విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   ఆదివారం 15 సెప్టెంబర్ట్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ



**సత్తుపల్లి, సెప్టెంబర్ 14( మన వార్త ప్రతినిధి )** సత్తుపల్లి మండలం గౌరి గూడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో గౌరి గూడెం కాంగ్రెస్ నాయకులు 32000. 00 రూపాయలు నగదు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి అందజేశారు. ఈ సందర్భంగా గౌరి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాలతో ఆసుపత్రులు కిటకిట

## వేడి ఆహారంతో బ్యాక్టీరియాకు చెక్



**మన వార్త** గ్రేటర్ హైదరాబాద్ లో జ్వరాలతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఒక్క ఫీవర్ ఆస్పత్రికే 600 నుంచి 800 వరకు ఓపీ కేసులు వస్తున్నాయి.వైరల్ ఫీవర్లు, డెంగీ, వాంతులు, విరేచనాలు, కీళ్లనొప్పులు, చలిజ్వరంతో బాధితులు క్యూ కడుతున్నారు. ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు 1500 నుంచి 2వేల వరకు ఓపీ కేసులు వస్తున్నాయి. నిలోఫర్ ఆస్పత్రిలో పిల్లల ఓపీ కూడా పెరిగింది. ఆ న వం య ా ని క ల్లా . . ఇమ్యూనిటీ దెబ్బతింటోంది..ఒకసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల చాలా మందిలో ఇమ్యూనిటీ దెబ్బతింటుంది. అలాంటి వారికి ఇన్ఫెక్షన్‌ను తట్టుకునే శక్తి సన్నగిల్లుతుందని వైద్యులు చెబుతున్ననరు. మురికివాడల్లో అపరిశుభ్రత కారణంగా దోమలు వ్యాప్తి చెంది వ్యాధులకు కారణమవుతున్నాయి. ప్రతి ఇంట్లో ఒకరిద్దరు..దాదాపు ప్రతి ఇంట్లో ఒకరిద్దరు జ్వరం బాధితులు ఉంటున్నారు. ఒకరి తర్వాత మరొకరు వైరల్ ఫీవర్లతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల ఓపీకి వచ్చే కేసులలో వైరల్ ఫీవర్లవే ఎక్కువగా ఉంటున్నాయి. వాటిలో 20 నుంచి 30 శాతం మందికి డెంగీ లక్షణాలు ఉంటున్నాయి. వేడి ఆహారంతో బ్యాక్టీరియాకు చెక్..కలుషిత నీరు, దోమల వల్ల జబ్బులు దాడి చేసే ముప్పు ఎక్కువగా ఉంది. నీటిని 100 సెంటిగ్రేడ్ వద్ద పది నిమిషాలు మరగబెట్టి ఆ తరువాత చల్లార్చి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. అన్నం కూడా వేడిగా ఉన్నప్పుడే తినాలి. బ్యాక్టీరియా ఉంటే ఆ వేడికి చనిపోతాయి. వంటలు, భోజనం చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఫ్రిడ్జ్‌లో పెట్టిన ఆహారం ఈ కాలంలో తీసుకోవద్దు. మస్కిటో రిపెల్లెంట్ క్రీమ్స్ నాలుగు గంటలకు ఒకసారి శరీరానికి రాసుకోవాలి. కళ్లవద్ద పూయవద్దు.

## ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



**మన వార్త** సచివాలయంలో ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ జరగనుంది.రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇందులో చర్చించనున్నారు. రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వం సాయంపై సమావేశంలో ప్రస్తావించనున్నారు. హైడ్రా పని విధానం-దీని చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం, బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీల ఏర్పాటు, రుణమాఫీ, రైతుభరోసాపై చర్చించే అవకాశం ఉంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## హైడ్రా రద్దు చేయాలని పిటిషన్

## కోర్టు కీలక వ్యాఖ్యలు



**మన వార్త** హైదరాబాద్ సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో చెరువులు, నాళాలు ఆక్రమించిన కబ్జాదారుల్లో హైడ్రా దడ పుట్టిస్తుంది. గడిచిన రెండు నెలలుగా హైడ్రా వార్తలు కుదిపేస్తున్నాయి.పలు అక్రమ కట్టడాలను కూల్చి వేసి దాదాపు 111 ఎకరాల భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. బఫర్, ఎఫ్టీఎల్ పరిధిలో ఉంటే చాలు ఎలాంటి నోటీసులు సైతం లేకుండా కూల్చివేతలు చేపట్టారు. అయితే జీవో 99ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రా కూల్చివేతలకు వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయించారు. కూల్చివేతలు నిలిపి వేసే విధంగా హైడ్రాకి ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడంపై ఆగ్రహం వెలిబుచ్చారు. వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూల్చేశారని పేర్కొన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసినట్లు కోర్టుకు పిటిషనర్ తెలిపారు. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా...



**-కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా.**
**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి.**

**హుజురాబాద్,సెప్టెంబర్14( మన వార్త ప్రతినిధి):** రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్ రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటరు గా నమోదు చేసుకోవాలని తెలిపారు.నాలుగు జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, కేవలం లక్ష మంది మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకున్నారని మిగతా వారందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితునుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని చెప్పారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్ లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,ఉపకారవేతనాలు కూడా ఇప్పించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని చెప్పారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నిటిని హైడ్రా తరహాలో తిరిగి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. తను కేవలం సేవాభావంతోనే రాజకీయాలలోకి వస్తున్నానని, 2018 లోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. ఆ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నానని, ఒకవేళ రాకపోయినా స్వతంత్రంగా నైనా పోటీ చేస్తానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## లాభాలు వస్తాయని ఆశ చూపి..

## బోర్డు తిప్పేసింది..




హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న డీకేజెడ్ సొల్యూషన్స్ అనే సంస్థ రూ.700 కోట్ల భారీ మోసానికి పాల్పడింది. తమ కంపెనీలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి.. దాదాపు30 వేల మంది నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసి ఇప్పుడు బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 10 రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బాధితులు శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సీసీఎస్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.అసలేం జరిగిందంటే..చెన్నైకి చెందిన ఆషిఫాక్ రహిల్, ఏపీకి చెందిన మహ్మద్ ఇక్బాల్ 2018లో మాదాపూర్ లో డీకేజెడ్ సొల్యూషన్స్ పేరిట ఆఫీస్ ఓపెన్ చేశారు. తమ కంపెనీలో ఇన్వెస్ట్ చేస్తే ప్రాఫిట్ పై 10 నుంచి 12 శాతం వరకు లాభాలు ఇస్తామని తెలిపారు. నిజమేనని నమ్మిన పలువులు ఇన్వెస్ట్ మెంట్ చేశారు. తెలంగాణ, ఏపీ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి సుమారు 30 వేల మంది లక్ష నుంచి 50 లక్షల వరకు డిపాజిట్ చేశారు. ఇలా మొత్తం 700 కోట్ల మేర ఇన్వెస్ట్ చేశారు. మొదట లాభాలు ఇచ్చి నమ్మకం కలిగించారు. అయితే, గత నెలలో సంస్థ నిర్వాహకులు బోర్డు తిప్పేశారు. ఆఫీసుకి తాళాలు వేసి ఎండీలు ఇద్దరు పరారయ్యారు. దాంతో బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 10 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసికొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## నూతన బ్రిడ్జి అతి త్వరలో

## నిర్మాణం చేపట్టాలి



**గంభీరావుపేట సెప్టెంబర్14మన వార్త ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ లింగన్నపేట టు గంభీరావుపేట మధ్యా వాగుపై తాత్కాలికంగా నిర్మించిన మట్టి రోడ్డు వాగు ఉధృతంగా ప్రవహించిన తాకిడికి మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుక కపోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు స్తంభించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వెంటనే కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విన్నవించగా వెనువెంటనే స్పందించి సంఘటనా స్థలానికి కెకె మహేందర్ కలెక్టర్ ఇ రోజు రావడం జరిగింది, ఇ సందర్భంగా కెకె మహేందర్ రెడ్డి కలెక్టర్ సదారు బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆర్ అండ్ బి అధికారులకు త్వరితగా నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అలాగే తాత్కాలికంగా మట్టి రోడ్డు వారం రోజుల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించడం జరిగింది. తదానంతరం ముస్తాఫానగర్ నుండి గంభీరావుపేట ఆలుమగల చెరువు లోకి నీరు వచ్చే కాలువలను పరిశీలించడం జరిగింది రైతులు పడుతున్న ఇక్కట్లను త్వరలో పరిష్కారానికి కృషి చెస్తామని భరోసా కల్పించారు,ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు పార్టీ నాయకులకు గ్రామ పెద్దలకు హాజరైన ప్రతి ఒక్కరికి హమీద్ తెలియజేశారు, ఇ కారిక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి బిసి సంక్షేమ ప్రతినిది పర్శహన్మండ్లు యువనాయకులు గంగి స్వామి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ దెశెట్టి రాజ శేఖర్ పరిసర గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరగంటి నర్సింలు రాజ్విర్ అక్కపెల్లి బాలయ్య జంగం రాజులు ఎడబోయన ప్రభాకర్ లక్కం నాంపల్లి గుడికాడి కుమార్ తాజోద్దిన్ విఠల్ కొక్కు రాజాం పరిసర గ్రామాల రైతులు, పార్టీ శ్రేణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సామజిక సేవకుడికి బీజేపీ నాయకుల సన్మానం




**చందుర్తి :సెప్టెంబర్ 14( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సమాజిక సేవాకులు మోతే రాములును బీజేపీ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా చందుర్తి బీజేపీ అధ్యక్షులు పొంశెట్టి రాకేష్ మాట్లాడుతూ ఇటీవల చందుర్తి గ్రామానికి వైకుంఠ రథం వితరణ చేసారు.గతం లో గ్రామ పంచాయతీ కి బాడీ ఫ్రీజర్ బహుకరించారు . ఇవే కాకుండా గ్రామంలో అనేక రకాల సేవాలు చేసారని, గ్రామంలోని మహనీయుల విగ్రహాలకు అనేక విరాళాలు ఇచ్చారని, ఇలాంటి వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి జనానికి మరిన్ని సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన రాజన్న ఆలయ అర్చకులు..



**వేములవాడ, సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న ఆలయంలో అర్చకులు గా విధులు నిర్వహిస్తున్న బావుసాయిపేట శ్రీనివాస్, చర్లపల్లి భాను లకు ముఖ్య అర్చకులు పదోన్నతి కలిపిస్తూ ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి ఈ రోజు ఈఓ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం ఏ ఈ ఓ శ్రవణ్,పర్యవేక్షకురాలు పూజిత,సీనియర్ అసిస్టెంట్ మంద సామి ,పురాణం వంశీ, నరేష్, ప్రధాన అర్చకులు ఈశ్వరిగారి సురేష్ తదితరులు ఉన్నారు.

## వినాయకుడిని దర్శించుకుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 14. (మన వార్త ప్రతినిధి ):**
మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని క్రిష్టియన్ కాలనీలో అమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడిని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రాజన్న దేవాలయ ఈఓ అధికారికి మన వార్త షీల్డ్ అందజేత



**వేములవాడ సెప్టెంబర్ 14 మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డికి మన వార్త షీల్డ్ ఇచ్చిన మన వార్త ప్రతినిధులు. దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వరుని ఆలయానికి నూతన ఈఓ కే.వినోద్ రెడ్డి వచ్చిన అనతి కాలంలోనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకునే చర్యలతో తనదంటూ ముద్ర వేసుకున్నారు. దీనితో స్థానిక ప్రజలు,భక్తులు వారు చేస్తున్నట్టు విధి నిర్వహణను అభినందిస్తున్నారు. అదేవిధంగా మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ దెబ్బేటి ప్రవీణ్ మరియు జయారపు శ్రీధర్ మన వార్త షీల్డ్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై స్పందిస్తున్నానని, అదేవిధంగా రానున్న రోజులలో ఆలయ అభివృద్ధికి తన ఉద్యోగరీత్యా తోడ్పడతానని అన్నారు.

## లక్నాపూర్ రహదారి పనులను పరిశీలిస్తున్న పురపాలక చైర్మన్



**వికారాబాద్ జిల్లా. పరిగి. సెప్టెంబర్.14 (మన వార్త ప్రతినిధి)**
పరిగి పట్టణంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి లక్నాపూర్ రహదారి ఏరియాలో గుంతలుగా ఏర్పడినటువంటి పనులను పరిశీలిస్తున్న పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడినటువంటి గుంతలను జెసిబి సహాయంతో చదను చేపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేష్ యాదవ్ నాయకులు ముకుందాం పురపాలక శానిటేషన్ విభాగం వినోద్, జగన్, శోభన్ ఆయా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు....



**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
గణపతి హెూమం విశిష్ట ఇదేఅధిక సంఖ్యలో పాల్గొంటున్న భక్తులు గణపతి హెూమం చేయడం ద్వారా ఎలాంటి పుణ్య ఫలాలు లభిస్తాయనే విషయంపై ప్రత్యేక కథనం మీకోసం అందించే ప్రయత్నం చేస్తోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని (కోరుట్ల బస్టాండ్) శ్రీసాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అష్టమి సందర్భంగా అర్చకులు వేద పండితులు గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం.. గణపతి హెూమాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు రావడంతో మండపంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.హెూమం చేయడం ద్వారా ఎలాంటి పుణ్య ఫలాలు లభిస్తాయని అర్చక స్వాములు,వేద పండితులను మీడియాగా అడగగా.విఘ్నాలన్నీ తొలగి సకల శుభాలు,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. మరి ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏదో ఒక రోజు గణపతి హెూమం మండప నిర్వాహకులు చేపించడం ద్వారా శుభ ఫలితాలు ఉంటాయని శాస్త్రాల్లో ఉందని వెల్లడించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలంటేనే ఆ తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలు హెూమాలు చేయడం ద్వారా అత్యంత విశేషమని అన్నారు. మిగతా రోజులతో పోలిస్తే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యజ్ఞ హెూమాలు చేయడం ద్వారా ఉత్తమని అర్చక స్వాములు వేద పండితులు పేర్కొన్నారు.గత 7ఏండ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శ్రీసాయి గణేష్ సేవా సమితి సభ్యులు ఘనంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**గంభీరావుపేట సెప్టెంబర్14మన వార్త ప్రతినిధి**
ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా, గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పీ హెచ్ సీ ఆవరణ, ల్యాబ్, మందులగది, ఇన్ పేషెంట్ గదులను, అలాగే డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. ముగ్గురికి పరీక్షలు చేయగా అందరికీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యులు తెలిపారు.పీ హెచ్ సీ ఆవరణను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని వైద్యుడికి కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో దవాఖానకు వస్తున్న అందరికీ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని వివరించారు. డెంగ్యూ నిర్ధారణ కిట్లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ఏమైనా మందులు, నిర్ధారణ పరీక్షల కిట్లు అవసరం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉన్నారు.

## వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
# ఘనంగా లింగార్చన



**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపం వద్ద శనివారం రోజున ఘనంగా లింగర్చన కార్యక్రమం నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనిత మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్.14 (మన వార్త ప్రతినిధి)**
మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ గా పెద్ద విజయ్ కుమార్ మరియు డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి



**-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి )**
డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ,బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.రూ.2,61,62,175/-(రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు.

## ప్రమాదపు అంచులో ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను
## పరిశీలించిన సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు కట్ట ఇటీవల కురిసిన వర్షాలకు కృంగి ప్రమాదకరంగా ఉన్నది" కృంగిన కట్టను సుజాతనగర్ మాదిగ ఐక్యవేదిక నాయకులు శనివారం నాడు పరిశీలించారు "ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గతంలో చెరువు కట్ట లో మధ్యభాగం కొంత వర్షాలకు కృంగి పగుళ్లకు గురైందని" అప్పుడు అధికారులు సరైన మరమ్మతులు చేయకపోవడం వలన నాసిరకంగా నిర్మాణ పనులు సాగించడం వలన మరల ఇప్పుడు ప్రమాద పరిస్థితి చేరిందని "ఇందులో అధికారులు నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనబడుతున్నదని ,కాంట్రాక్ట్ అవినీతి ఏంటో అర్థం అవుతున్నదని అన్నారు" ఒకవేళ కట్టకు ఏదైనా ప్రమాదం జరిగితే వేలాది పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని, దిగువనున్న పదుల సంఖ్యలో గ్రామాలు వరద ముంపుకు గురవుతాయని, ప్రాణ నష్టం కూడా ఎక్కువ జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఎండాకాలంలో చెరువులో నీరు తక్కువ ఉన్న సమయంలో పక్కా ప్రణాళికతో కట్టకు శాశ్వత పరిష్కారం చేయని అధికారుల వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు "గతంలో చెరువు కట్టకు మంజూరైన నిధులు ఎలా ఖర్చు పెట్టారో అధికారులు తెలపాలని డిమాండ్ చేశారు "ఇకనైనా కాలయాపన చేయకుండా నేటి పాలక వర్గం పక్క ప్రణాళిక తో కట్టకు శాశ్వత పరిష్కారం చేయాలని, చెరువుకు సంబంధించిన వందలాది ఎకరాలు ఆక్రమణకు గురైందని, గురైన భూమిని మరల చెరువులో కలిపే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని, అన్ని అనువుగా ఉన్న ఈ చెరువును పర్యాటక ప్రాంతంగా చేయాలని కోరారు "ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,ఉపాధ్యక్షులు అంకి శెట్టి రామకృష్ణ ,సహాయ కార్యదర్శి తడికమల్ల దిలీప్, కేసు పాక వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, కాకాటి బాబు, ప్రత్యేక ఆహ్వానితులు కత్తి యోగేష్, సిద్దెల నరేందర్ ,మురిపిటి నాగేష్ ,గుండేటి రాములు ,,మండల నాయకులు మురిపిటి కన్నయ్య ,గంగపురి వెంకటేశ్వర్లు ,గార్ల రవి, చర్ల అమృత రావు ,పెంబుల నరసింహారావు, సీలపోగు సురేష్ ,వజ్జా జాను, గుర్రం రమేష్, తోకల వెంకటేశ్వర్లు, పోతురాజు రంజిత్ ,దామెర్ల తేజ, పెడమర్తి శేషు, కాక టి రవి, కత్తి నరసింహారావు ,కొంగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో సమస్య తీర్చి ఔరా అనిపించుకున్న చంద్రశేఖర్



**జహీరాబాద్, సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** గుంతలమయమైన రోడ్డు తో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల సమస్యను, కొన్ని గంటల సమయంలోనే పరిష్కరించి ప్రజలచే ఔరా అనిపించుకున్నారు మాజీ మంత్రి డాక్టర్ ఎ చంద్రశేఖర్. జహీరాబాద్ మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలో గత కోంత కాలంగా కురుస్తున్న వర్షాలతో గుంతల మయమైన రోడ్లతో వాహనాల రాకపోకలకు, నడవడానికి కూడా రాకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి సమస్యను గ్రామస్తులు కాంగ్రెస్ నేత మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ద్రుష్టి కి తీసుకువచ్చారు. స్పందించిన చంద్రశేఖర్ వెంటనే కాంగ్రెస్ నాయకులతో కలిసి శేఖాపూర్ గ్రామంలో రోడ్లను పరిశీలించారు. ధ్వంసమైన రోడ్డును బాగుచెయ్యాలని జెజె కాంట్రాక్టు అదినేత జావీద్ కు సూచించారు. కాంట్రాక్టర్ కొన్ని గంటల వ్యవధిలోనే రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు సమస్య తీరనుండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా భాషా దినోత్సవ వేడుకలు



**రుద్రంగి (రాజన్న సిరిసిల్ల) మనవార్త ప్రతినిధి స్వామి** రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం ఉపాధ్యాయులు హిందీ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ప్రిన్సిపల్ హరినాథరాజు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు హిందీ ఉ పాధ్యాయులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యత పై వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులైన చేయడం జరిగింది అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఏలిగేటి నరేష్ ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు

## ఫిరాయింపులపై మాట్లాడే నైతికత టీఆర్ఎస్ పార్టీకి లేదు



**-పార్టీల విలీనంతో రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్**

**-హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీయడానికి కెసిఆర్ కుట్ర**

**గజ్వేల్ సెప్టెంబర్ 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీకి లేదని, పదేళ్ల కాలంలో 32 మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్న ఏ ఒక్కరిపై అనర్హత వేటు వేయాలేదని, దళిత నాయకుడు ప్రతిపక్ష నేత గా చూడలేక పోయిన నీచ చరిత్ర కేసీఆర్ దని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీయడానికి కేసీఆర్ కుట్ర పన్నుతుండగా, అందులో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పావుగా మిగిలిపోక తప్పదని ఎద్దేవా చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర కాంట్రాక్టర్లకు పెద్దపీట వేసి లబ్ధి పొందగా, మళ్లీ ప్రాంతీయతత్వం, వేర్పాటువాదాన్ని తెరపైకి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలను దెబ్బతీయడానికి, పార్టీలను లేకుండా చేయడానికి కెసిఆర్ వేసిన ఎత్తులు, జిత్తులను రాష్ట్ర ప్రజలు తిరస్కరించి తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టం చేశారు. అయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ పార్టీకి తగిన బుద్ధి చెప్పినప్పటికీ, కేటీఆర్, హరీష్ రావులకు బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో అగ్గిపెట్టె సంఘటన ఇంకా మర్చిపోలేదని, ప్రస్తుత ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, గాంధీ గొడవలో చేతికి గాయం తగిలినట్టు చేసిన జిమ్మిక్కును రాష్ట్ర ప్రజలు అసహ్యి%శీ%చుకుంటున్నట్లు చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి బయటపడుతున్నందునే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి పీఏసీ గొడవ తెరపైకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు క్షమించరని, పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, అజ్గర్, దప్పు గణేష్, కొడకండ్ల బాలు, అందీపూర్ బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ



**-ఎం అనిల్ కుమార్ మన వార్త**

బోడుప్పల్:వినాయక నవరాత్రి ఉ త్సవాల సందర్భంగా చిన్నక్రాంతి కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపం ఆవరణలో జి ఎన్ కె కన్స్ట్రక్షన్ అదినేత గోరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,కొత్త రవి గౌడ్,ప్రభాకర్ గౌడ్, విక్రమ్ గౌడ్, మురళి గౌడ్,శివ శంకర పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ముఖ్య అతిథులను గోరిగే నర్సింహ కురుమ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రాజు,నిలుగొండ వెంకటేష్ గౌడ్ కొలుకులపల్లి శ్రీనివాస్ బాపిరాజు, విక్రమ్ గౌడ్, వీరమల్ల శివ పటేల్, సంజీవ్,రామరాజు,ఆర్ల ప్రవీణ్ ,ఉమేష్, రాజేందర్ రెడ్డి మల్ల మల్లేష్ కురుమ,సంతోష్ కుమార్, రాంరెడ్డి, శ్రీనివాస్ చారి రవీందర్, నవీన్ రెడ్డి,ప్రవీణ్ యాదవ్,మల్లేష్ కురుమ,శ్రీధర్ యాదవ్, సతీష్, యకస్వామి కురుమ,బీసు నరేష్ గౌడ్, ఉమేష్, శివరాత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ మండపంలో అన్నదాన కార్యక్రమం



**సెప్టెంబర్ 14(మన వార్త ప్రతినిధి)** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో అన్నదానం.ఈ రోజు 8వ రోజు సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆర్కే భూపాల్ రెడ్డి గారు మరియు కాలనీ పెద్దలైనటువంటి కే సత్తయ్య గారు జనరల్ సెక్రెటరీ బీబీ రఘుపతిరావు గారు ట్రెజరర్ పాల్గొని కాలనీవాసులు తమకంటే పెద్దలైనటువంటి వారిని గౌరవ మర్యాదలతో సత్కరించి అన్న ప్రసాదాలు పంపిణీ చేసి తమ కాలనీవాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎలాంటి ఆపదలు కలగకుండా ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్టు తెలిపారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు..



**-బోయిన్పల్లి మండల కేంద్రంలో, పార్టీ శాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి ఘన నివాళి...**

**వేములవాడ, సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

అఖిల భారత సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారా%శీ% ఏచూరి గత 20 రోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతూ మరణించడం జరిగింది. ఆయనకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల శాఖ పక్షాన అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘన నివాళులు, జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు ఆయన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి గా వామపక్ష భావజాలకు ఆకర్షితుడై పీడిత వర్గాల కొరకు మరియు భారత దేశంలో సమా సమాజ నిర్మాణం కోసం తన జీవితాంతం ఎర్రజెండ బాటలో ఉండి పోరాడిన మహనీయుడు. బడుగు , బలహీన వర్గాల , మరియు కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు తన జీవితంలో ఎలాంటి మచ్చ లేకుండా నీతి నిజాయితీకి మారుపేరుగా ఒక గొప్ప మేధావిగా బహుభాషా కోహిదుడిగా ప్రశంసలు అందుకున్న మహనీయుడు,,2005, నుంచి 2017, వరకు రాజ్యసభ సభ్యులుగా మరియు పార్లమెంట్ సభ్యుడిగా కూడా కొనసాగినాడు.ఆయన ఆశ య సాధనల కోసం ఆయన వారసులుగా నిరంతరం రాబోయే కాలంలో ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకొని తన ఆశయమే మా మార్గంగా నిరంతరం రాబోయే కాలంలో పీడిత వర్గాలకై, శ్రామికులకై, కార్మిక వర్గాల కోసం పోరాటం నిర్వహిస్తామని తెలుపుతూ, యువత కూడా ఆయన ఆశయాలను అందిపుచ్చుకొని కమ్యూనిజం వైపు బాటలు వెయ్యాలని కోరుకుంటూ కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మండల నాయకులు కడుదుల రవి, ఆవుల రాములు, పొత్తూరి నరసయ్య, కార్మికులు పొత్తూరి మహేందర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన సాదు సజ్జన భజన కార్యక్రమం..



**వేములవాడ, సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

చందుర్తి మండలం,రామన్నపేట గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా చందుర్తి సాధు సజ్జన భజన మండలి వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సౌజన్యంతో పదవ సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా సంగీత విభావరి భక్తి పాటలతో భజన బృందం గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి.ఆది దేవుని పాటతో మొదలుకుని పలు పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ విభాగం రాష్ట్ర కన్వీనర్ సేవా రత్న అవార్డు కళాతపస్వి ,యెల్లా పోశెట్టి, జిల్లా సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, చందుర్తి మండల మాజీ ఎంపీటీసీ పులి సత్యం కళాకారుల విభాగం జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి రాజేశం గౌడ్ మరియు సాధు సజ్జన భజన మండలి వారు వేణు, మర్రి మల్లేశం దేవుడు, షిరిడి మల్లేశం, మర్రి లక్ష్మయ్య ,మేడిశెట్టి రాజు, మర్రి లక్ష్మణ్ ,తిప్పని భూమేష్ , రాజూరి రాజయ్య ,రాజూరి జనార్ధన్, సింగర్ రాజు రాజూరి విష్ణు కుమార్, రాజూరి సద్గుణ,మర్రి భూమేష్, మర్రి రాజు, కుమ్మరి నర్సయ్య, బుర్ర రాజారాం, చింతం వెంకటి, పోతరాజు నాగేశం, నరసింగాపూర్ రాజారాం, దేవన్న,బొడ్డు తిరుపతి, బొడ్డు మహేందర్, బొడ్డు బాబు, తిప్పని శ్రీనివాస్ ,బాసోజు మనీ, బాసోజు శ్రీశైలం, మరి శంకర్ మర్రి సందీప్ మరి నిశాంత్ క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో సంగీత విద్వాంసులు కీబోర్డ్ సత్యం, తప్లా సతీష్, ప్యాడ్ రఘురాం, సౌండ్ వివ సిస్టం డిష్ రాజు వివిధ గ్రామాల నుండి దాదాపు 200 మంది కళాకారులు పాల్గొన్నారు ముందుగా రామన్నపేటలోని వినాయక విగ్రహం వద్ద ఘనంగా ప్రజలు నిర్వహించిన సంగీత వినాయక విభాగం కార్యక్రమం నిర్వహించిన కళాకారుల విభాగం రాష్ట్రయెల్ల పోశెట్టి మాట్లాడుతూ మమ్మల్ని ఇంత ఘనంగా సన్మానించినందుకు ఉత్సవ కమిటీ అలాగే కళాకారులందరికీ నా కళాకారుల పక్షాన కళాభివందనాలు తెలియజేస్తూ ఈ నెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్ నందు ఉద్యమకారుల కళాకారుల ఘన సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ చందుర్తి మండలంలోని గ్రామాల కళాకారుల సన్మానం పొందుటకు సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ వారాల దేవయ్య 9247455970 కు మిగతా వివరాలు సంప్రదించాలను కోరుతూ సాధుసజ్జనమండలి వేణు మల్లేషములు పాల్గొన్న కళాకారులకు గ్రామ కళాకారులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిమజ్జనం రోజు మద్యం అమ్మకాలు బంద్...



**హన్మకొండ సెప్టెంబర్ 14(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**:ఈ నెల 16 గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ %ు% రెస్టారెంట్లు, క్లబ్లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తెరిస్తే చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బీసీల ముద్దు బిడ్డ మహేశ గౌడ్ ప్రమాణ స్వీకారానికి బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలి



**హబ్సిగూడ,సెప్టెంబర్ 14 ఎం అనిల్ కుమార్ మన వార్త** టిపిసిసి అధ్యక్షునిగా హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగే ప్రమాణ స్వీకారానికి బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ.పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నాం.మొదటినుండి రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉ న్న బీసీలకే పీసీసీ పీఠం ఇవ్వాలని తాము చేసిన పోరాటం ఫలించిందని అనివార్యంగా బీసీలకు పిసిసి పీఠం కట్టబెట్టడాన్ని తమ స్వాగతిస్తున్నామని అని తెలిపారు.కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీల ఆకాంక్షలను గౌరవించి సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకొని చివరికి బీసీలకు పిసిసి పీఠం కట్టబెట్టి బీసీలను గౌరవించినట్లుగా భావిస్తున్నామని అందుకు బిసి సమాజం తరపున రాహుల్ గాంధీకి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి ధన్యవాదాలు తెలిపారు.ఆతి సామాన్యమైన బీసీ కుటుంబంలో పుట్టి అచంచలుగా పిసిసి స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్రంలోని బీసీల తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## త్వరతగతిన దొంగతనం కేసు చేదించిన గజ్వేల్ పోలీసులు



**-రూ.80 వేల నగదు,20 తులాల వెండి స్వాధీనం**

**- అడిషనల్ సీఐముత్యంరాజు**

**గజ్వేల్ సెప్టెంబర్ 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తాళం పగలగొట్టి ఇంట్లో చోరీకి పాల్పడ్డ వ్యక్తులను త్వరత గతినలో గజ్వేల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు మాట్లాడుతూ గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల మల్లయ్య అదే గ్రామానికి చెందిన సతవ్వ మల్లయ్య ఇంటి దొంగతనానికి పాల్పడ్డారు.క్యాసారం సత్యవ్వ భర్త మల్లయ్య ఈ నెల 9 ఉదయం 10 గంటలకు ఆమె భర్తతో కలిసి ఇంటికి తాళం వేసి తాళం చెవిని ఇంటి బయట సెల్పు పెట్టి వేరే గ్రామానికి వెళ్లారు. తిరిగి తేదీ 11 నాడు రాత్రి 8:30 గంటలకు వచ్చారు. బయట ఉన్న తాళం చెవిని తీసుకొని లోపలికి వెళ్లి బీరువాను చూడగా అందులో గల నగదు రూ. 80 వెలు, వెండి పట్టగొలుసులు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని దరఖాస్తు ఇచ్చారు.కేసు పరిశోధనలో భాగంగా టెక్నాలజీ ఉపయోగించి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. దొంగతనము తనే చేసినట్లు ఒప్పుకున్న నిందితుని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కేసును త్వరగా చేదించినందుకు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, ఏఎస్ఐలు యాదగిరి, పండరి, పోలీస్ సిబ్బంది నవీన్, రవి , నరేందర్, వెంకటేష్ లను గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించినారు. రివార్డ్ గురించి సిపి కి ప్రపోజల్స్ పంపిస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల,కళాశాలలను బలోపేతం చేద్దాం



**-సంగారెడ్డి సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చెన్నూరి రూపేష్**

**హసన్ పర్తి సెప్టెంబర్ 14(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** ప్రతి ఒక్కరూ తాము చదువుకున్న పాఠశాలల, కళాశాల మౌలిక వసతులకోసం తమ వంతుగా కృషి చేయాలని, తాను విద్య అభ్యసించిన హన్మకొండ జిల్లా హసన్ పర్తి పాఠశాలను దాతల సహకారంతో అభివృద్ధి చేస్తానని సంగారెడ్డి ఎస్పి చెన్నూరి రూపేష్ హామీ ఇచ్చారు.శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెడిసిన్ లాంటి పోటీ పరీక్షలు నిమిత్తం, తన స్నేహితుడైన పారిశ్రామికవేత్త సత్యనారాయణ సహకారంతో 7 లక్షల రూపాయల వ్యయంతో పుస్తకాలను ముఖ్య అతిథిగ విచ్చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు.అలాగే దాతలైన సత్యనారాయణ, డాక్టర్ ఉదయ్ లను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించి సన్మానించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ సునీత, పాఠశాల బాలుర బాలికల ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు విజయలక్ష్మి, సుమాదేవి, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పదవీవిరమణ పొందిన,జాతీయ అవార్డు గ్రహీత సముద్రాల రామనరసింహ చారి పాఠశాల ఆభివృద్ధికై చేసిన సేవలను కొనియాడుతూ శాలువాతో సన్మానించారు.

## సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన నాగిరెడ్డి



**జహీరాబాద్, సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసిన తనకు గత నెల రోజులుగా సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పట్లోళ్ళనాగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పట్లోళ్ళ నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత 30 రోజులుగా తన గెలుపు కోసం రాత్రి, పగలు కష్టపడి జహీరాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా బలపర్చి, ఓట్లు వేయించిన యూత్ కాంగ్రెస్ అగ్రిగేటర్ల కు, ఓట్లు వేసిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్ణయాల మేరకు ఎల్లవేళలా నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల, అసెంబ్లీ జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన కార్యక్రమంలో డీజేలు నిషేధం



**-హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు**

**హసన్ పర్తి సెప్టెంబర్ 14(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, డీజే సౌండ్స్ నిషేధమని హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. మండల పరిధిలో గల వివిధ గ్రామాల్లో గల వినాయక మండప నిర్వహకులకు,డీజే ఓనర్లు, ఆపరేటర్లకు హసన్ పర్తి పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు.సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో డీజే లు నిషేధం అని,మండల పరిధిలో గల డీజే ఓనర్లు,ఆపరేటర్లను గణేష్ నిమజ్జన కార్యక్రమం దృష్ట్యా హసన్ పర్తి తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఎవరైనా గణేష్ మండప నిర్వాహకులు గాని, డీజే ఓనర్లు ఆపరేటర్లు గాని అత్యుత్సాహంతో నిమజ్జన కార్యక్రమంలో డీజే పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని సీఐ చేరాలు హెచ్చరించారు.

## పురోహితులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి స్థాపించిన వినాయకుని మండపం వద్ద పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న గోపన్నగారి చంద్రశేఖర్ శర్మ పురోహితుడు ఆధ్వర్యంలో దూర్వాష్టమి రోజు మహాగణపతి హెూమం లోక కళ్యాణార్థం కార్యక్రమం నిర్వహించాము మరియు ఆదివారం రోజు శ్రీ విఘ్న వినాయకుడి మహా పూజ నిర్వహిస్తున్నామని చంద్రశేఖర్ శర్మ తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పాల్గొన్నాయి.

## ఇంజనీర్లను సన్మానించిన బిర్లాశక్తి సిమెంట్ సభ్యులు...



**వేములవాడ సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలో భాగంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జాతీయ ఇంజనీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బిర్లాశక్తి సిమెంట్ సంస్థ తరఫున వేములవాడలో ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు . అదేవిధంగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం డిప్యూటీ ఇంజనీర్ మధు రఘునందన్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిర్లాశక్తి సిమెంట్ వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు. దేశ అభివృద్ధిలో, రక్షణ రంగం మరియు వివిధ రంగాల్లో ఇంజనీర్లు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిర్లాశక్తి సిమెంట్ డీలర్ నాగుబోతు రవీందర్, తెలంగాణ క్లస్టర్ హెడ్ అనిల్ వర్మ మరియు టెక్నికల్ మేనేజర్ ఎన్ సురేశ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 14( మన వార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని పాత అంజనపురం, కొత్త అంజనాపురం,గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపాలను దర్శించిన కొత్తగూడెం శాసన సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , వారితోపాటు మండల కార్యదర్శి భూక్యా ధశ్రు,జక్కుల రాములు ,కుమారి హనుమత్,కుమారి కృష్ణ, వదిలే శ్రీను, తాళ్లూరి ధర్మారావు, తాళ్లూరి పాపారావు, దండి సురేష్, బొడ్డు కేశవరావు,దండు నాగేశ్వరావు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో తనదంటూ ముద్ర వేసుకున్న చిన్నాల శ్రీకాంత్



**జమ్మికుంట, సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం లో భాగంగా నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ యువజన పోటీలో నిలబడిన చిన్నాల శ్రీకాంత్. గత కొన్ని సంవత్సరాల నుండి నియోజకవర్గ స్థాయిలో అందరితో కలిసి మెలిసి ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతూ స్థానిక ప్రజలు,యువతలో తనవంతు ముద్ర వేసుకొన్న ఘనత చిన్నాల శ్రీకాంత్ కు వచ్చింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి నిద్రహారాలు మాని యువజన కాంగ్రెస్ బలోపేతం కోసం మెంబర్షిప్ చేసి ఎన్నికల అంఖాన్ని పూర్తి చేసిన ప్రతి ఒక్క కార్యకర్త కి వందనం అన్నారు.సంస్థాగతఎన్నికలు కావునఇన్నిరోజులు విడిగాఎవరి ప్యానెల్ కివారుపనిచేసుకున్న చివరికి మనం అంతా కాంగ్రెస్ అని అన్నారు.

# తుమ్మేటీ హఠాత్మరణం..



**-పలువురు నాయకులు సంతాపం.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 14 ( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు తుమ్మీటి సమ్మి రెడ్డి శుక్రవారం రాత్రి గుండె పోటుతో అకాల మరణం చెందారు.విద్యార్థి నాయకుడి నుంచి అ%శీ%చలంచలుగా ఎదుగుతూ ప్రజలకు సేవలు చేస్తూ,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు,వ్యాపారస్తులకు ఎనలేని సేవలు అందించారు. మృదు స్వభావం,అంకితా భావం,సేవాభావం,మంచి తనమున్న మనిషి మానవ లోకం విడిచి వెళ్ళడం చాలా బాధాకరం. సమ్మీ రెడ్డి హఠత్మరణం తో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పలువురిని కంటతడి పెట్టించింది. అన్నా మమ్ములను విడిచి మా మధ్య నుండి వెళ్ళిపోయావా అంటూ స్నేహితులు,అభిమానులు విలపించారు.సమ్మీ రెడ్డి మృతి చెందిన విషయం తెలియగానే మంత్రి పొన్నం ప్రభాకర్ తుమ్మెటి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు. బీ జె పి పార్టి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ స్వప్నా కోటి,సొసైటీ చైర్మన్ సంపత్, మాజి సర్పంచ్ మల్లయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు సంతాపం వ్యక్తం చేస్తూ అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి భారీ జరిమానా..



**కోనరావుపేట సెప్టెంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన సకినాల భూమయ్య అనే వ్యక్తి బైండోవర్ ఉల్లంగించినందుకు ఎమ్మార్వో భారీ జరిమానా విధించారని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. సకినాల భూమయ్య గత సంవత్సరం సెప్టెంబర్ 14వ నాటుసారాతో పట్టు పడగా ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు. ప్రవర్తన మార్చుకోకుండా నాటు సారాయిని అమ్మడంతో బైండోవర్ ఉల్లంఘించినందుకు శనివారం రూ.25 వేల జరిమానా ఎమ్మార్వో విజయ ప్రకాశ్ రావు విధించారని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు సారాయి తయారీ అమ్మకాలు జరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, నాటు సారాయి తయారీకి దూరంగా ఉండాలని తెలిపారు. నాటు సారాయి తయారీపై 8712658830 నంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడునని ఈ సందర్భంగా తెలిపారు.

## వినాయక నిమజ్జన సమయంలో డీజే లకు అనుమతి లేదు



**-పట్టణ సీఐ రవి.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 14( మన వార్త ప్రతినిధి):**

వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని పట్టణ సిఐ రవి తెలిపారు. నిమజ్జన సమయంలో డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని అన్నారు.పట్టణంలో వినాయకులు నెలకొల్పి నిర్వాహకులు శాంతియుతంగా పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అదే తరహాలో నిమజ్జనం రోజు కూడా శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు.నిమజ్జనం రోజు తొందరగా పూజ కార్యక్రమాలు ముగించుకొని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు.డీజేలు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని పేర్కొన్నారు .వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరో వార్డులో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన చైర్పర్సన్ కాపు సీతామాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 14 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ఆరో వార్డు చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మదర్ వార్డ్ లో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రామవరం యు పి హెచ్ సి డాక్టర్ ఈ రాము మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో భాగంగా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆరో వార్డు రామవరం లో పరిశుభ్రత పాటించడం జరుగుతుందని వార్డు ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాము మాట్లాడుతూ రామవరం చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఒళ్ళు నొప్పులు అనారోగ్యంగా అనిపించిన వెంటనే ఆశ వర్కర్లను సంప్రదించాలని వారి సూచనలతో యు పి హెచ్ సి క వచ్చిడాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారన్నారు. అనంతరం పీహెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు గురించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. మెడికల్ క్యాంపులో శనివారం 81 మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం అనంతరం డాక్టర్ సూచనలు సలహాలు ఇచ్చి వారి జబ్బులకు తగ్గ మందులు వారికి అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి రామవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము, కే రాజేశ్వరి, కవిత ఏఎన్ఎం, శిరీష మెప్మా ఆర్పి, నాగమణి, రాధిక ఏ డబ్ల్యు టి ఎస్, ఆశాలు భవాని, రాజమణి, ఆయాలు సరిత, రాణి, సుజాత, నిర్మల, సుదర్శన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.